వివేకానంద విద్యార్థులకు రాష్ట్రపతి అభినందన

ప్రజాశక్తి-రాజోలు


వివేకానంద విద్యార్థులతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

1ఎం1బి రాష్ట్రపతి సదస్సుకు వివేకానంద విద్యార్థులు అర్హత సాధించారు. గ్రామీణ ప్రాంతాల యువతలో నైపుణ్యాల అభివృద్ధి కోసం, పర్యావరణ పరిరక్షణ, సుస్థిరాభివద్దే లక్ష్యంగా పని చేస్తున్న 1ఎం1బి సంస్థ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో 15 మంది విద్యార్థులు ఎంపిక కాగా, ఆంధ్రప్రదేశ్ తరపున మలికిపురం మండలం విశ్వేశ్వరాయపురంలోని వివేకానంద విద్యార్థినులు పెసల భువన సాధిక, నల్లి రోజలిన్ ఎంపిక అయ్యారని ప్రిన్సిపల్ పివివి.వరప్రసాద్ తెలిపారు.

2024 స్మృతి కవనం...

కొంత ఖేదం.. కొంత మోదం.. సుఖ సంతోషాలు, కష్టనష్టాలను పంచిన ఈ ఏడాది మరో కొన్ని గంటల్లో కాలగమనంలో కలిసి పోనుంది. మంచి చెడులను మనకే వదిలేసి మాయమైపోనుంది. జరిగిన తప్పుల నుంచి గుణపాఠాలు నేర్చుకుని మంచిగా జీవించాలనే సందేశాన్నిచ్చింది. ఎన్నో ఉద్యమాలకు ఊపిరి పోసింది. రాజకీయ మార్పులకు వేదికైంది. ఎన్నో స్మృతులను తనలో నిక్షిప్తం చేసుకుంది. ఆ స్మృతుల కవనం ఒకసారి ...

జనవరి 2024


అంగన్‘వేడి’

సమస్యలు పరిష్కరించాలని, హామీలను అమలు చేయాలంటూ అంగన్‌వాడీలు సుదీర్ఘ పోరాటం చేశారు. ఎస్మాను ప్రయోగిస్తానన్నా భయపడకుండా పోరాటాన్ని కొనసాగించారు. 22న ‘చలో విజయవాడ’ నేపథ్యంలో అంగన్‌వాడీలను పోలీసులు నిర్బంధించారు.

10న తునిలో, 20న మండపేటలో, 29న రాజమహేంద్రవరంలో టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు బహిరంగ సభను నిర్వహించారు.

14న ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా కోడిపందేలు యథావిధిగా జరిగాయి. పోలీసులు ప్రేక్షక పాత్రకే పరిమితమయ్యారు. ఎన్నికల సంవత్సరం కావడంతో విపరీతంగా బరులు వెలసాయి. 29న రాజమహేంద్రరంలో ‘రా.. కదిలిరా’ సభలో టిడిపి అధినేత చంద్రబాబు పాల్గొన్నారు.

12న తుది ఓటర్ల జాబితాలను ఎన్నికల సంఘం విడుదల చేసింది

ఫిబ్రవరి 2024


కాంగ్రెస్ జోరు

7న డిఎస్‌సిని ప్రకటించాలంటూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరుద్యోగులు ధర్నాలు నిర్వహించారు.

9న రాజమండ్రిలో పిసిసి అధ్యక్షురాలు వైఎస్.షర్మిళ పర్యటించారు. 16న కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త పిలుపులో భాగంగా రాజమహేంద్రవరం పోస్టాఫీసు నుంచి కోటగుమ్మం సెంటర్ వరకూ కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన జరిగింది. సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు సంఘాలు పాల్గొన్నాయి.

20న రాజమహేంద్రవరంలోని ఎవి.అప్పారావు రోడ్డులో ఉన్న జనసేన జిల్లా కార్యాలయంలో జనసేన నాయకులు, కూటమి నాయకులతో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ సమావేశమయ్యారు.

22న గోపాలపురం మండలంలో దూడలపై పులిదాడి చేసినట్టు అటవీశాఖ అధికారులు ధ్రువీకరించారు.

మార్చి 2024



మోగిన నగరా...

మార్చి 16న ఎపి అసెంబ్లీ స్థానాలు, ఎంపీ స్థానాలకు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. దీంతో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. అయితే అంతకు ముందు నుంచే జిల్లాలో ఎన్నికల సందడి మొదలైంది. ఆయా పార్టీలు అభ్యర్థులను ప్రకటించడంతో పాటూ ముందస్తుగా ప్రచారాన్ని నిర్వహించాయి. 23న కాకినాడ ఎంపీ, 24న రాజమండ్రి ఎంపీ స్థానాలకు కూటమి అభ్యర్థులను ప్రకటించింది. 26న టిడిపి పొలిట్ బ్యూరో సభ్యునిగా రెడ్డి సుబ్రహ్మణ్యం నియమితులయ్యారు. టిడిపి జాతీయ కార్యదర్శిగా మాజీ మంత్రి జవహర్‌ను నియమించారు.

27న అనపర్తి బిజెపి అభ్యర్థిగా మాజీ సైనికుడు శివకృష్ణంరాజు పేరును ప్రకటించారు.

30న కాకినాడ జిల్లా పిఠాపురంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పర్యటించారు. ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు.

ఏప్రిల్ 2024


ఎట్టకేలకు తీర్పు

రాష్ట్రంలో సంచలనం సృష్టించిన వెంకటాయపాలెం శిరోముండనం కేసులో నేరం రుజువు కావడంతో ఎంఎల్‌సి తోట త్రిమూర్తులుకు విశాఖపట్నంలోని ఎస్‌సి, ఎస్‌టి ప్రత్యేక న్యాయస్థానం 18 నెలల జైలు, జరిమానా విధిస్తూ ఏప్రిల్ 16న తుది తీర్పును వెలువరించింది. అయితే అదే రోజున ఆయన బెయిల్‌పై బయటకు వచ్చారు. 25న రాజమహేంద్రవరంలోని ఆంధ్రా పేపరుమిల్లుకు యాజమాన్యం లాకౌట్ ప్రకటించింది. వివిధ పార్టీల అధినేతలు జోరుగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. వైసిపి అధినేత జగన్, టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌లు బహిరంగ సభలు, రోడ్ షోలను నిర్వహించారు. 16న రాజమండ్రిలోని ఆనం రోటరీ హాల్లో నిర్వహించిన ప్రజాస్వామ్య పరిరక్షణ సభలో సిపిఎం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శులు వి.శ్రీనివాసరావు, కె.రామకృష్ణ పాల్గొన్నారు.

మే 2024


‘ఓటె’త్తారు...

మేలో ఎండల వేడిమికి ఎన్నికల సెగ తోడవ్వడంతో జిల్లాలో వాతావరణం వేడెక్కింది. పోలింగ్ తేదీ దగ్గర పడటంతో ఆయా పార్టీలు ముమ్మరంగా ప్రచారం నిర్వహించాయి. 7న రాజమహేంద్రవరంలో నిర్వహించిన సభలో ప్రధాని మోడి, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ పాల్గొన్నారు. ఏప్రిల్ 13న ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. కాకినాడ జిల్లాలో 76.37, తూర్పు గోదావరి జిల్లాలో 79.43, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 81.68 శాతం ఓటింగ్ నమోదైంది. ఇవిఎంలను నన్నయ యూనివర్శిటీలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రానికి తరలించారు. 19న కోనసీమ జిల్లా రావులపాలెంలోని గౌతమి గోదావరిలో స్నానానికి దిగి ఇద్దరు యువకుల మృత్యువాత, మరొకరు గల్లంతు. 26న రాజమహేంద్రవరంలో దంపతుల అనుమానాస్పద మృతి సంచలనంగా మారింది.

జూన్ 2024


కొలువుదీరిన కొత్త ప్రభుత్వం

జూన్‌లో కొత్త ప్రభుత్వం కొలువు దీరింది. 4వ తేదీన నన్నయ యూనివర్శిటీలో ఎన్నికల కౌంటింగ్ ప్రారంభమైంది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కూటమి క్లీన్ స్వీప్ చేసింది. అన్ని స్థానాల్లో హవా చాటింది. వార్ వన్‌సైడ్ అన్నట్టుగా మూడు జిల్లాల్లో మొత్తం 21 స్థానాలను కైవసం చేసుకుంది. వీటిలో టిడిపి అభ్యర్థులు 14 స్థానాల్లో, జనసేన అభ్యర్థులు 6 స్థానాల్లో, బిజెపి అభ్యర్థి ఒక స్థానంలో విజయకేతనం ఎగురు వేశారు. అధికార వైసిపి పార్టీ ఘోర పరాజయం పొందింది. కాకినాడ, రాజమండ్రి, అమలాపురం పార్లమెంటు స్థానాలను సైతం కూటమి తన ఖతాలో జమేసుకుంది. 12న కేబినేట్ ఎన్నిక జరిగింది. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా నుంచి కూటమి ప్రభుత్వంలోకి జనసేన అధినేత పవన్ కల్యాణ్, కందుల దుర్గేష్, వాసంశెట్టి సుభాష్‌లకు చోటు దక్కింది. 23న జిల్లా కలెక్టర్లను మార్పు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

జులై 202


వరదపోటు

జులై 3న కాకినాడ జిల్లాలో ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పర్యటించారు. పలు ముఖ్య శాఖల అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించారు.

9న కాకినాడ జిల్లా తాళ్లరేవు మండల పరిధిలోని కోరంగి వన్యప్రాణి అభయారణ్యంలో నీటి పిల్లులు గణనపై అటవీశాఖ దృష్టి సారించింది.వీటి గణనకు ప్రత్యేక కార్యాచరణను రూపొందించింది.

18న జెఎన్‌టియుకె ఇన్‌ఛార్జి విసిగా కెవిఎస్‌జి.మురళీకృష్ణను, నన్నయ విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జి విసిగా వై.శ్రీనివాసరావును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీగా చేసింది.

28న గోదావరికి భారీగా వరద పోటెత్తింది. కోనసీమ లంకలను ముంచెత్తింది. గోదావరిని ఆనుకుని ఉన్న పల్లపు ప్రాంతాలు, పంటలు నీట మునిగాయి.

ఆగస్టు 2024


సినిమా చెట్టు ఇక లేదు

ఆగస్టు 5న కొవ్వూరు మండలం కుమారదేవంలో గోదావరి ఒడ్డున ఉన్న సినిమా చెట్టు నేలకొరిగింది. ఈ వృక్షం వయసు 150 సంవత్సరాలు. ఈ చెట్టు వద్ద అనేక సినిమా షూటింగ్‌లు జరిగాయి.

సమస్యలను పరిష్కరించాలంటూ స్కీమ్ వర్కర్లు కలెక్టరేట్లను ముట్టడించారు. భారీగా కార్మికులు పాల్గొన్నారు.

23న సిఎం చంద్రబాబు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం వానపల్లిలో పర్యటించారు. గ్రామసభలో పాల్గొన్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు.

31న పుష్కరాలు-2027కు సంబంధించి కలెక్టర్ అధ్యక్షతన సమీక్షా సమావేశం జరిగింది. రైల్వేస్టేషన్‌ను రూ.240 కోట్లతో అభివృద్ధి చేయాలని నిర్ణయించారు.

సెప్టెంబర్ 2024


ఏలేరు ఉగ్రరూపం

సెప్టెంబర్ 2న గోదావరికి మరోసారి వరదలు వచ్చాయి. దీంతో పలుచోట్ల పొలాలు, లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. 8న రాజమహేంద్రవరంలో పులి సంచారం కలకలం సృష్టించింది. 10 రోజుల పాటు సంచరించి చివరికి కనిపించకుండా మాయమైంది. 10న ఏలేరు ఉగ్రరూపం దాల్చింది. ఏలేరు పరివాహక ప్రాంతాలను ముంచెత్తింది. వరద ముంపు ప్రాంతాల్లో 11న సిఎం చంద్రబాబు పర్యటించారు. 12న దేవరపల్లి మండలం చిన్నాయిగూడెం శివారు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏడుగురు కూలీలు మృతి చెందారు. వీరంతా నిడదవోలు మండలానికి చెందినవారు.

సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరి మరణంతో జిల్లాలో విషాదం నెలకొంది. ఆయన కాకినాడకు చెందిన వారు. ఈ సందర్భంగా పలువురు సంతాపం వ్యక్తం చేశారు

అక్టోబర్ 2024


ఇసుక పోరు

4న ఉచిత ఇసుక కోసం భవన నిర్మాణ రంగ కార్మికులు వివిధ రూపాల్లో నిరసనలు తెలిపారు.

16న జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రులన్ను ప్రభుత్వం నియమించింది. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రిగా కింజరాపు అచ్చెన్నాయుడు, కాకినాడ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రిగా నారాయణ, తూర్పు గోదావరి జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రిగా నిమ్మల రామానాయుడు నియమితులయ్యారు.

21న వాలంటీర్ హత్య కేసులో మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ కుమారుడు పినిపే శ్రీకాంత్‌ను పోలీసులు అరెస్టు చేశారు.

27న గోకవరం మండలం గుమ్మళ్లదొడ్డిలో ఉన్న అస్సాగో ఇథనాల్ పరిశ్రమ కాలుష్యాన్ని వ్యతిరేకిస్తూ గ్రామస్తులు చేపట్టిన ఆందోళనపై పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. నిరవధిక నిరహారదీక్ష చేస్తున్న ఉద్యమకారులను బలవంతంగా అరెస్టు చేశారు.

నవంబర్ 2024


దారుణం

1న కాజులూరు మండలం శెలపాక గ్రామంలో ముగ్గురు దారుణ హత్యకు గురయ్యారు. వివాహేతర సంబంధం విషయంలో బత్తుల చిన్నయ్య, పొట్లకాయల నాగేశ్వరరావు కుటుంబాల మధ్య పాత కక్షలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే బత్తుల చిన్నయ్య, బత్తుల రాజు, బత్తుల రమేష్‌లను అతిదారుణంగా హత్య చేశారు.

2న కడియం మండలం బుర్రిలంకలో ఒడిసాకు చెందిన మహిళపై ముగ్గురు అత్యాచారానికి పాల్పడి, హత్య చేశారు.

5న ఉండ్రాజవరం మండలం తాడిపర్రులో ఫ్లెక్సీ కడుతూ విద్యుత్ షాక్‌కు గురియై నలుగురు యువకులు మృతి చెందారు.

10న కుడా, రుడా ఛైర్మన్లుగా తుమ్మల రామస్వామి, బొడ్డు వెంకటరమణ చౌదరి నియమితులయ్యారు.

13న శాసన సభ విప్‌లుగా ఎంఎల్‌ఎలు యనమల దివ్య, దాట్ల సుబ్బరాజు నియామకం.

డిసెంబర్ 2024


సమరోత్సాహం

సిపిఎం మూడు జిల్లాల మహాసభలు ఉత్సాహభరిత వాతావరణంలో సాగాయి. సిపిఎం శ్రేణుల్లో సమరోత్సాహాన్ని నింపాయి. ప్రజా సమస్యలపై సమగ్రంగా చర్చించి చేపట్టేబోయే ప్రజాపోరాటాలకు దిశానిర్దేశం చేశాయి. కాకినాడ సిపిఎం జిల్లా కమిటీ 11 మందితో, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కన్వీనింగ్ కమిటీ ఏడుగురితో, తూర్పు గోదావరి జిల్లా కమిటీ 12 మందితో ఏర్పాటైంది. కాకినాడ జిల్లా కార్యదర్శిగా కరణం ప్రసాదరావు, తూర్పు గోదావరి జిల్లా కార్యదర్శిగా టి.అరుణ్, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కన్వీనర్‌గా కారం వెంకటేశ్వరరావు ఎన్నికయ్యారు.

టీచర్స్ ఎంఎల్‌సి ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థి బొర్ర గోపిమూర్తికి గురువులు ఘన విజయాన్ని అందించారు. మొదటి ప్రధాన ఓటుతోనే భారీ విజయాన్ని కట్టబెట్టారు.

అమిత్ షా వ్యాఖ్యలపై నిరసనలు

రాజోలు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అవమానించిన కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షాను కేంద్ర మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని వామపక్షాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యాన జిల్లాలోని పలుచోట్ల సోమవారం ఆందోళనలు చేపట్టారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

అమలాపురం అధికార మదంతో అడుగడుగునా కుల వివక్షతో సాక్షాత్తు పార్లమెంటులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను అవహేళన చేసి రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షాను కేంద్ర మంత్రి పదవి నుండి భర్తరఫ్ చేయాలని వామపక్ష దళిత ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. 10 వామపక్ష పార్టీలు ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం అమలాపురం కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అమిత్ షా డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వామపక్ష దళిత ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి కేంద్ర హోమ్ మంత్రిగా గద్దెనెక్కిన అమిత్ షా అడుగడుగునా మతోన్మాదంతో కులోన్మాదంతో ఉద్దేశపూర్వకంగా అంబేద్కర్‌ను అవహేళన చేస్తూ అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. అమిత్ షాకు ప్రధానమంత్రి మోడీ వత్తాసు పలకడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. అనంతరం కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు, దళిత ఐక్యవేదిక కన్వీనర్ జంగా బాబూరావు, కార్యదర్శి ఇసుకపట్ల రఘుబాబు, సిపిఐ జిల్లా కార్యదర్శి కె.సత్తిబాబు, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేవు తిరుపతిరావు, గెడ్డం సురేష్ బాబు, బిఎస్‌పి ఇన్‌ఛార్జి పొలమూరి మోహన్ బాబు, ఐద్వా కార్యదర్శి టి.నాగ వరలక్ష్మి, శెట్టిబత్తుల తులసిరావు, గోగి మురళి, మోకా శ్రీను, పధ్వీరాజ్ లావణ్య, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రాజోలులో పెద్దఎత్తున నిరసన తెలిపారు. సాయిబాబా గుడి నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకూ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌ను అవమానించడం అన్యాయమన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి భారత రాజ్యాంగాన్ని మార్చివేసేందుకు కుట్ర పన్నుతున్నారని, అందులో భాగంగానే అవమానించారని విమర్శించారు. దేశంలో ప్రజల మధ్య అనైక్యత చేసేందుకు కుల, మత ఘర్షణలు పెడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకుడు పీతల రామచంద్రరావు, సిపిఐ రాజోలు నియోజకవర్గ కార్యదర్శి దేవ రాజేంద్ర ప్రసాద్, నాయకులు చెవ్వాకుల సూర్యప్రకాశరావు, బుంగ సత్యనారాయణ, కందికట్ల గిరిజ, బళ్ల పర్వతాలు, చెల్లుబోయిన తాతారావు, దేవ సురేషబాబు, నల్లి బుజ్జిబాబు, పుల్లెల ఆనంద్, దళిత సంఘాల నాయకులు బత్తుల మురళీకృష్ణ, కొల్లాబత్తుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మండపేట అమిత్ షా వ్యాఖ్యలను ఖండిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ప్లకార్డులు చేతబట్టి అమిత్ షాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు టౌన్ కన్వీనర్ కె.నరేంద్ర మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సిహెచ్.రాణి, ఉమా, సరస్వతి, రమణ, బి.కొండ పాల్గొన్నారు.

కాట్రేనికోన పల్లంకుర్రు బస్‌స్టాండ్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకుడు విప్పర్తి మోహన్ రావు, విత్తనాల రాంబాబు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు సింహాద్రి మాట్లాడారు. బిజెపి ప్రభుత్వాన్ని వెనక ఉండి నడుపుతున్న ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని దేశ ప్రజలపై రుద్దడం కోసం అంబేద్కర్ క్రెడిబిలిటీని తగ్గిస్తూ పార్లమెంట్ సాక్షిగా అమిత్‌షా వ్యాఖ్యలు చాలా దుర్మార్గమైనవన్నారు. తక్షణం వాటిని వెనక్కి తీసుకోవాలని దేశ ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షా భారత దేశ ప్రజానీకానికి బహిరంగ క్షమాపణలు చెప్పాలని, అమిత్‌షాను కేంద్రమంత్రి పదవి నుండి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వాకపల్లి వెంకటేశ్వరరావు, కముజు సత్తిబాబు, రాయపురెడ్డి కృష్ణ, శ్రీను, సురేష్, సుధీర్, సత్యనారాయణ పాల్గొన్నారు.


అమలాపురం కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న వామపక్ష, ప్రజా సంఘాల నాయకులు

ముమ్మిడివరం స్థానిక బళ్ల గేటు సెంటర్లో చేపట్టిన నిరసనలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు జి.దుర్గాప్రసాద్, మండల కార్యదర్శి సకిలే సూర్యనారాయణ మాట్లాడారు. కెవిపిఎస్ నాయకులు యు.ప్రసాద్, ఎన్.వెంకటేష్, పాము బాలయ్య, దొమ్మేటి వీరరాఘవులు, అనసూరి లక్ష్మణరావు, కె.సత్యనారాయణ, మూడే చినసత్యనారాయణ, కొప్పిశెట్టి గణేష్, రాయుడు వీర్రాజు, ఇళ్ల దుర్గారావు, అర్జున్‌రావు, సుబ్బారావు పాల్గొన్నారు.

రామచంద్రపురంలో వామపక్షాల ఆధ్వర్యంలో పాత బస్టాండ్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. సిపిఎం నాయకులు బలరాం, సిపిఐ నాయకులు పి.రాము, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు బి.సిద్ధు, వెంటపల్లి భీమశంకరం తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంబటి కృష్ణ, సి.హెచ్.రాజారెడ్డి, దళిత నాయకులు వెంటపల్లి రామకృష్ణ, గుబ్బల శ్రీను, కార్మిక సంఘాల నాయకులు బాబ్జి, కోట రమేష్, ఎన్.మాధవ పాల్గొన్నారు.



ముమ్మిడివరంలో..



రాజోలులో..


రామచంద్రపురంలో..

నేరాలు ఘోరాలు

విద్యుత్ షాక్‌తో క్లీనర్ మృతి

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని చిన బ్రహ్మదేవం గ్రామంలో విద్యుత్ షాక్‌తో లారీ క్లీనర్ పెచ్చెట్టి నాగేశ్వరరావు(56) మృతి చెందినట్లు ఎస్ఐ మౌనిక తెలిపారు. కలకత్తా నుంచి బొగ్గు లోడుతో వచ్చిన లారీ బొగ్గును అన్‌లోడ్ చేసి చేపల కాలీ తొట్టిలను పాలకొల్లు తీసుకువెళ్లేందుకు లోడింగ్ చేస్తున్న సమయంలో లారీ క్లీనర్ పైకి ఎక్కాడు. ఈ నేపథ్యంలో పైన ఉన్న విద్యుత్ లైన్‌ను తాకడంతో విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. దీంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు పశ్చిమగోదావరి జిల్లా కోడూరు మండలం మట్టపర్రు వాసిగా గుర్తించామన్నారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెద్దాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించామని, ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ చెప్పారు.

వరి కుప్ప దగ్ధంపై కేసు నమోదు

ప్రజాశక్తి - కోటనందూరు

మండలంలోని జగన్నాధపురం గ్రామ సమీపంలో వరి కుప్ప దగ్ధంపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ టి.రామకృష్ణ తెలిపారు. గ్రామానికి చెందిన రైతు బంగారు కొండబాబుకు చెందిన రెండు ఎకరాల్లో పండిన వరి పంటను కుప్పగా వేశాడు. అయితే ఆదివారం రాత్రి ఆ కుప్ప దగ్ధం అయిపోయిందని ఫిర్యాదు చేశాడు. దీంతో సంఘటనా ప్రాంతాన్ని సోమవారం సిఐ జి.చెన్నకేశవరావు, ఎస్ఐ టి.రామకృష్ణ సందర్శించారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి వరి కుప్ప ప్రమాదవశాత్తు తగలబడిందా? లేక ఎవరైనా తగలబెట్టారా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

10 మద్యం సీసాల స్వాధీనం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని నీలాద్రి రావు పేట గ్రామంలో సోమవారం నిర్వహించిన దాడుల్లో నిల్వ చేసిన 10 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని ఒక వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు సిఐ అర్జునరావు తెలిపరు. ఈ దాడిల్లో ఎక్సైజ్ ఎస్ఐలు ప్రసాదరావు, చిట్టిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

పది మంది బైండోవర్

ప్రజాశక్తి - పెద్దాపురం

మండల పరిధిలో 10 మంది కోడిపందేలు ఆడే పాత ముద్దాయిలను బైండోవర్ చేసి సోమవారం తహాశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మి వద్ద హాజరు పరిచినట్లు ఎస్ఐ మౌనిక తెలిపారు.

సారా బట్టీపై దాడి

ప్రజాశక్తి - రౌతులపూడి

మండలంలోని ఎస్ అగ్రహారంలో సారా తయారీ కేంద్రంపై తుని ఎక్సైజ్ ఎస్ఐ శాస్త్రి ఆధ్వర్యంలో సిబ్బంది దాడి చేశారు. ఈ దాడిలో సారా తయారీకి ఉపయోగించే 300 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు.

పేకాట శిబిరాలపై దాడి

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు గ్రామ శివారు కోళ్ల ఫారంలో ఆదివారం రాత్రి కొవ్వూరు రూరల్ ఎస్ఐ కె.శ్రీహరి తన సిబ్బందితో కలిసి పేకాట శిబిరాలపై దాడులు చేశారు. 26 మందిని అరెస్టు చేశారు. వారి నుంచి రూ.1.48 లక్షల నగదు, 26 సెల్ ఫోన్లు, నాలుగు బైకులను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని స్టేషన్ రైటర్ పెరవలి శ్రీనివాస్ తెలిపారు

ఆలమూరు : మండలంలోని నర్సిపూడిలో పేకాట శిబిరంపై పోలీసులు నిర్వహించిన దాడిలో ఏడుగురిని అదుపులోనికి తీసుకుని కేసు నమోదు చేశారు. రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్.విద్యాసాగర్‌కు వచ్చిన సమాచారం మేరకు ఎస్ఐ ఎం.అశోక్ సిబ్బందితో ఆదివారం అర్ధరాత్రి నర్సిపూడిలో పేకాట శిబిరంపై దాడి చేశారు. ఏడుగురిని అదుపులోనికి తీసుకుని వారి వద్ద రూ.21,100లు నగదును స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ తెలిపారు.

బాల్య వివాహం చేసుకున్న యువకుని అరెస్ట్

ప్రజాశక్తి - రాజానగరం

బాల్య వివాహం చేసుకున్న ఒక యువకుని పోలీసులు అరెస్టు చేశారు. బాలికను జిల్లా బాలిక సంరక్షణ కేంద్రానికి పంపారు. ఈ నెల 25న రాజానగరం మండలం కొత్తతుంగపాడుకు చెందిన దొడ్డా మణికంఠ అదే గ్రామానికి చెందిన 16 ఏళ్ల బాలికతో బంధువులు, పెద్దల సమక్షంలో వివాహం చేశారు. వివాహ చట్టం ప్రకారం బాలికకు 21 ఏళ్ల నిండకపోవడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. రంగపేట ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎస్‌కెజె.బేగం బాలికను జిల్లా బాలికా సంరక్షణ కేంద్రానికి పంపారు.

గడ్డి మందు తాగిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి - సీతానగరం

గడ్డి మందు తాగిన వ్యక్తి చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో ఈ నెల 29న మృతి చెందాడు. కూనవరం గ్రామానికి చెందిన బడుగు గరటయ్య(34) కొంతకాలం నుంచి మద్యానికి బానిసయ్యాడు. ఈనెల 28న కూనవరం సచివాలయం వద్ద పడిపోయి ఉన్నాడు. కుటుంబ సభ్యులు గమనించి చూడగా గడ్డి మందు తాగినట్టు గుర్తించారు. వెంటనే రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో ఈ నెల 29 సాయంత్రం మృతి చెందాడు. మృతునికి భార్య కుమారుడు ఉన్నారు. సోదరుడు బడుగు ముత్యాలరాయుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ రామ్‌కుమార్ తెలిపారు.

ఎటిఎంలో చోరీకి విఫల యత్నం

గోపాలపురం : ఎస్‌బిఐ ఎటిఎంలో చోరీకి గుర్తు తెలియని వ్యక్తి విఫల యత్నం చేశాడు. ఈ ఘటన ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుదంఇ. స్థానికులు, బ్యాంకు సిబ్బంది సమాచారం మేరకు ఎస్ఐ కె.సతీష్‌కుమార్ ఈ ఎటిఎంను పరిశీలించారు. ఎస్ఐ మాట్లాడుతూ ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తి బండ రాయితో ఎటిఎంను పగలగొట్టేందుకు ప్రయత్నం చేసి ఉన్నట్టు అనుమానిస్తున్నామన్నారు. ప్రయత్నం విఫలం కావడంతో అక్కడ నుంచి పరారయ్యాడని తెలిపారు ఈ మేరకు కేసు నమెదు చేశామని తెలిపారు.



ఎటిఎంను పరిశీలస్తున్న పోలీసులు

10 స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఆలమూరు

పదో తరగతి విద్యార్థులకు ఎస్‌టియు తయారు చేసిన స్టడీ మెటీరియల్‌ను ఎంపిడిఒ ఎ.రాజు, తహశీల్దార్ కె.జె.ప్రకాష్‌బాబు, ఎంఇఒ-1 బి.అప్పాజీ సోమవారం ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ఈ స్టడీ మెటీరియల్ విద్యార్థులకు సులభంగా అర్థం చేసుకుని చదువుకునేందుకు పరీక్షల్లో మంచి మార్కులు సాధించడానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ-2 పివి.సుబ్బరాజు, ఎఒ ఎంవి.మెహర్ ప్రకాష్, ఎస్‌టియు మండల అధ్యక్షుడు వంశీకృష్ణ, ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్, చక్రవర్తి, రాజగోపాల్ పాల్గొన్నారు.

సదస్సులను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - ఆలమూరు

రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ కెజె.ప్రకాష్‌బాబు అన్నారు. మండలంలోని మడికి పంచాయతీ వద్ద సోమవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాయింట్ ఫీల్డ్ విభజన, పట్టాదారు పేరు నమోదు, జాయింట్ ఫీల్డ్ మ్యుటేషన్, విస్తీర్ణంలో వ్యత్యాసం, సర్వే నెంబర్ కోర్రేషన్‌పై దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షుడు దొండపాటి సుబ్బరాజు, టిడిపి మాజీ మండల అధ్యక్షుడు కొత్తపల్లి కృష్ణ, డిటి సుబ్బరాజు, ఆర్ఐ రామాయమ్మ, మండల సర్వేయర్ ప్రభావతి, కార్యదర్శి వెంకటరత్నం పాల్గొన్నారు.

విద్యుత్ ఉప కేంద్రం సందర్శన

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

మండలంలోని వెదురుమూడి వద్ద ఉన్న విద్యుత్ ఉప కేంద్రాన్ని సోమవారం మాచర ఉన్నత పాఠశాల విద్యార్థులు సందర్శించారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా పిఎంశ్రీ పాఠశాలగా ఎంపిక పట్ల పాఠశాలలోని లెవెల్ 1, లెవెల్ 2, విద్యార్థులు విద్యుత్ ఉప కేంద్రాన్ని సందర్శించినట్లు పాఠశాల హెచ్ఎం రమాదేవి తెలిపారు. ఈ సందర్భంగా విద్యుత్ ఉప కేంద్రం పనితీరు, వాటి నిర్వాహణ, మెయింటెనెన్స్, తదితర అంశాలను విద్యుత్ శాఖ సిబ్బంది విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల వెంట ఉపాధ్యాయులు రాజశేఖర్, శివ శ్రీను, ఒకేషనల్ శిక్షకులు శ్రీనుబాబు, ఉన్నారు.

యుటిఎఫ్ ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఐ.పోలవరం

కొమరగిరి పంచాయితీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద సోమవారం యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభ సంబరాల పోస్టర్లను జిల్లా గౌరవాధ్యక్షుడు వాకపల్లి శాస్త్రి, ప్రధాన కార్యదర్శి పడమటి ఏడుకొండలు ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ యుటిఎఫ్ ఏర్పడి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా 2025 జనవరి 5 నుండి 8వ తేదీ వరకూ యు.టి.ఎఫ్ స్వర్ణోత్సవ మహాసభ సంబరాలు నిర్వహిస్తామని తెలిపారు.

ఎన్‌సిసితో ఉన్నత విద్యావకాశాలు

ప్రజాశక్తి - ఆలమూరు

ఎన్‌సిసి సర్టిఫికెట్ వల్ల విద్యార్థులకు మానసిక దఢత్వంతో పాటు ఉన్నత విద్యావకాశాలు చేకూరతాయని ఆరవ ఆంధ్ర నావెల్ యూనిట్ కమాండర్ అక్షయ అరుణ్ పేర్కొన్నారు. మండలంలోని కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం ఎన్‌సిసి విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 2న ఎన్‌సిసి సర్టిఫికెట్ కోసం విద్యార్థులంతా పరీక్షకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ బి.గోవిందరావు, ఎంఇఒ బి.అప్పాజీ, ఉపాధ్యాయులు పి.సత్యనారాయణ, వి.శ్రీదేవి, పి.వెంకటరావు పాల్గొన్నారు.

ఎస్ఐ అశోక్ సేవలకు క్యాష్ రివార్డు

ప్రజాశక్తి - ఆలమూరు

ఎస్ఐ ఎం.అశోక్ సేవలకు ఎస్‌పి ద్వారా సోమవారం క్యాష్ రివార్డును స్వీకరించారు. జాతీయ రహదారిపై ఇటీవల ప్రమాదాల నివారణకు ఎస్క్కై అశోక్ తీసుకున్న చర్యలకు ప్రమాదాలు భారీగా తగ్గడంతో ఆయనను ఈ రివార్డుకు ఎంపిక చేశారు. అమలాపురంలోని ఎస్‌పి కార్యాలయంలో ఎస్‌పి కృష్ణారావు క్యాస్ట్ రివార్డును ఎస్ఐ అశోక్‌కు అందజేశారు. ఆయనను పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు అభినందించారు.



శిబిరంలో సేవలందిస్తున్న వైద్యాధికారి కెజె.ప్రశాంత్

130 మందికి వైద్య సేవలు

ప్రజాశక్తి- మామిడికుదురు

అప్పనపల్లి కనకమహాలక్ష్మి ఆలయం వద్ద సోమవారం నగరం పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ కెజె.ప్రశాంత్ ఆధ్వర్యంలో 104 వైద్య సేవ శిబిరం నిర్వహించారు. 130 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేశారు. శీతాకాలం వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం పి.శ్రీదేవి, ఎంఎల్‌హెచ్‌పి.నికిత, డిఇఒ సిహెచ్‌ఎస్‌వి.సత్యనారాయణ, ఎంపిహెచ్ఎ విఘ్నేష్, ఆశా వర్కర్స్ దుర్గా అలివేలు కుమారి సేవలందించారు.

అర్జీదారుల నుంచి 165 ఫిర్యాదుల స్వీకరణ

ప్రజాశక్తి-అమలాపురం

అర్జీదారుల నుంచి స్వీకరించిన ఫిర్యాదులకు అధికారులు జవాబుదారీగా ఉండాలని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి, డిఆర్‌డిఎ, డ్వామా, ఐసిడిఎస్ పీడీలు డాక్టర్ వి.శివశంకరప్రసాద్, ఎస్.మధుసూదన్, ఎం.ఝాన్సీరాణి అర్జీదారుల నుంచి సుమారు 165 ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మీకోసం నోడల్ అధికారులు సకాలంలో సమస్యలు పరిష్కరించే దిశగా పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. సుపరిపాలనే లక్ష్యంగా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చిన అర్జీల పరిష్కారంపై నోడల్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. తొలుత పిజిఆర్ఎస్ కార్యక్రమానికి సంబంధించి రిసెప్షన్, సమాచార కౌంటర్లతో పాటు రిజిస్ట్రేషన్, హెల్ప్ డెస్క్, వికలాంగుల అర్జీల స్వీకరణ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ కార్తీక్, డిఎం హెచ్ఒ డాక్టర్ దుర్గారావు దొర, సిడిపిఒ శాంత లక్ష్మి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ మహేష్ కుమార్, జెసి నిశాంతి

పాపారావు సేవలు ఎనలేనివి

ప్రజాశక్తి - ఆలమూరు

కమ్మ మహాజన సంఘం జిల్లా ఉపాధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ప్రముఖ పారిశ్రామికవేత్త వంటిపల్లి పాపారావు సేవలు ఎనలేనివని సంఘం అధ్యక్షుడు ఈదల రాంబాబు, ఈదల నల్లబాబు, వంటిపల్లి సతీష్ కుమార్ ప్రశంసించారు. సోమవారం పాపారావును ఆయన నివాసంలో ఘనంగా సత్కరించారు. గన్ని బాబి, నెక్కింటి ప్రసాద్, బొబ్బా రాంబాబు, బొబ్బా వెంకన్న బాబు, బొబ్బా సుబ్రహ్మణ్యం, చిలుకూరి రంగయ్య, గన్ని శ్రీనివాస్, ఉండవిల్లి మురళి, బొబ్బా రత్నాకర్, వైట్ల అబిచౌదరి, వెంకట శ్రీనివాస్ పాల్గొన్నారు.

నూకాంబిక ఆలయ అభివృద్ధి వేగవంతం

ప్రజాశక్తి - ఆలమూరు

నూకాంబిక ఆలయ అభివృద్ధికి చర్యలు చేపట్టి పనులు వేగవంతం చేసామని, దాతల కూడా సహకరించాలని ఆలయ ఇఒ ఉండవల్లి వీర్రాజు చౌదరి అన్నారు. ఆలయ ప్రాంగణంలో ఆయన ఆధ్వర్యంలో సోమవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇప్పటికే నూతనంగా ఆలయ ముఖ మండపం, ప్రాకారాలు నిర్మాణం పూర్తయ్యిందని తెలిపారు.

పేదలకు దుస్తులు, చీరల పంపిణీ

ప్రజాశక్తి-ఆత్రేయపురం

బొబ్బర్లంకలో సోమవారం రాహుల్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షుడు కుంచే చిన సత్యనారాయణ ఆధ్వర్యంలో నిరుపేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి గౌరవాధ్యక్షుడు రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. సెక్రెటరీ కుంచే సత్య రాహుల్, కుంచే వెంకటరమణ, వెంపటి కృష్ణమూర్తి, కుంచే విజయ కుమారి, గంధ్రోతు సతీష్ బాబు, కోనాల భీమయ్య పాల్గొన్నారు.

న్యూ ఇయర్ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఆత్రేయపురం

వాడపల్లి వెంకటేశ్వరస్వామి నూతన సంవత్సర కేలండర్‌ను సోమవారం టిడిపి క్యాంపు కార్యాలయంలో ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధరరావు, తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, కెవి.సత్యనారాయణరెడ్డి, కరుటూరి నరసింహారావు, ముదునూరి వెంకటరాజు, కాయల జగన్నాథం పాల్గొన్నారు.

రీ సర్వే ప్రాజెక్టుకు ఈదరాడ ఎంపిక

ప్రజాశక్తి -మామిడికుదురు

రీ సర్వే కోసం ఈదరాడ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ప్రభుత్వం ఎంపిక చేసిందని డిట కె.శరణ్య తెలిపారు. సోమవారం గ్రామ పంచాయతీ వద్ద సర్పంచ్ చుట్టగుళ్ల లక్ష్మి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. అనంతరం అవగాహన ర్యాలీ నిర్వహించారు. రైతుల భూములు నిర్ధారణకు రీ సర్వే నిర్వహిస్తామన్నారు.

ఎస్‌సి వర్గీకరణ తీర్పు అసమంజసం

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

ఎస్‌సి వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కులాల ఐక్యతను దెబ్బ తీస్తుందని ఇది అసంమంజసమని మాల మహానాడు నాయకులు పేర్కొన్నారు. సోమవారం మాల మహానాడు మండల అధ్యక్షుడు కొంకి వెంకటబాబ్జి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. అనంతరం రెచ్చగొట్టే విధంగా ప్రకటనలు చేస్తున్న మంద కృష్ణ మాదిగపై కేసు నమోదు చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. గెద్దాడ బుద్ధరాజు, పాము సత్యనారాయణ, పెయ్యల బాలకృష్ణ పాల్గొన్నారు.

అవార్డు గ్రహీత డాక్టర్ రవితేజకు సత్కారం

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

బెస్ట్ ఎక్సలెన్స్ డాక్టర్ అవార్డు పొందిన అమలాపురం కోనసీమ కేర్ హాస్పిటల్ అధినేత డాక్టర్ కారెం రవితేజను సోమవారం చల్లపల్లిలో ఘనంగా సత్కరించారు. చల్లపల్లి అంబేద్కర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ రవితేజకు శాలువాలు కప్పి పూలమాలలతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.కార్యక్రమంలో కాట్రు ఆనందరావు, కుసుమే వెంకన్న, పోలిశెట్టి శివాజీ, యరగర్త వెంకటేశ్వరరావు, బడుగు శ్రీనివాసరావు, బూసి బుజ్జిదొర, వరసాల సత్యనారాయణ, కొల్లు భగవాన్ దాస్, ఇసుకపట్ల నరేష్, వీర బాలరాజు, బుంగా పండు, గెడ్డం లక్ష్మణరావు, కుంచే అంబేద్కర్, కాట్రు మధు, పరమట వెంకటేశ్వరరావు, జంగా సత్యనారాయణ, యరగర్త అబ్బు, సల్మాన్ సాహెబ్ పాల్గొన్నారు.

రోడ్డు నాణ్యతపై కలెక్టర్‌కు ఫిర్యాదు

ప్రజాశక్తి-ఐ.పోలవరం

కేశనకుర్రు పంచాయితీ పరిధిలో పొగాకులంక ఏటిగట్టు నుంచి నాగమల్లి చెట్టు వరకు చేపట్టిన బిటి రోడ్డు నిర్మాణంలో నాణ్యత లోపించిందని వైసిపి మండల అధ్యక్షుడు పిన్నమరాజు వెంకటపతి రాజు, ఎంపిటిసి చెల్లి రమాదేవి సోమవారం కలెక్టరుకు పిర్యాదు చేశారు. వారు విలేకర్లతో మాట్లాడుతూ ఏటిగట్టు పటిష్టత కోల్పోవడమే కాకుండా, వరదలు వచ్చినపుడు ప్రమాదాలు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.

సిఎం సహాయ నిధితో భరోసా

ప్రజాశక్తి-రాజోలు

పేదలందరికీ సిఎం సహాయనిధితో భరోసా కల్పిస్తున్నట్లు రాజోలు ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ తెలిపారు. అనారోగ్యంతో బాధ పడుతున్న ఊడాది వయస్సు చిన్నారి బైరిశెట్టి ప్రజ్ఞ కుటుంబానికి సోమవారం రూ.10 లక్షల చెక్కును ఎంఎల్ఎ కార్యలయంలో ఎంఎల్ఎ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్యశ్రీ అందని వారందరికీ సిఎంఆర్ఎఫ్ ద్వారా చేయూతనందిస్తామని తెలిపారు.

నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి-కె.గంగవరం

నూతన సంవత్సర వేడుకల్లో నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తప్పవని కె.గంగవరం ఎస్ఐ జానీ బాషా తెలిపారు. యువకులు నూతన సంవత్సర వేడుకలు రోడ్లమీద చేసుకోవద్దని, ఎవరి ఇంట్లో వాళ్ల జరుపుకోవాలని సూచించారు. ఎవరైనా సైలెన్సర్ తీసి వాహనాలు డ్రైవ్ చేస్తే బైకును సీజ్ చేసి కేసు నమోదు చేస్తామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిని అరెస్టు చేస్తామన్నారు. ట్రిపుల్ రైడింగ్ చేసిన వారిపై కేసులు ఉంటాయని, మైనర్లకు వాహనాలు ఇవ్వడం, రోడ్లపై కేక్ కటింగ్, ఆడవారిపై ఈవ్ టీజింగ్ వంటివి చేస్తే చర్యలు తప్పన్నారు. పేకాట, కోడిపందేలు, గుండాట, జూద క్రీడలు ఆడిన వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు.

బీచ్ వాలీబాల్ పోటీల విజేత తమిళనాడు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం



బహుమతులు అందిస్తున్న ఎంఎల్ఎ ఆనందరావు

ఎస్.యానాం బీచ్‌లో నిర్వహిస్తున్న జాతీయ మహిళా బీచ్ వాలీబాల్ పోటీల్లో తమిళనాడు జట్టు విజేతగా నిలిచింది. మూడు రోజులుగా జరుగుతున్న డే అండ్ నైట్ బీచ్ వాలీబాల్ పోటీల్లో మన రాష్ట్రంతో పాటు తమిళనాడు, కేరళ, పాండిచ్చేరి, వెస్ట్ బెంగాల్, గోవా, గుజరాత్ జట్లు పాల్గొని హోరాహోరీ తలపడ్డాయి. ఆదివారం రాత్రి జరిగిన ఫైనల్స్‌లో తమిళనాడు జట్టు విజేతగా నిలవగా చెన్నై వేల్స్ యూనివర్సిటీ జట్టు ద్వితీయ స్థానంలో, పుదుచ్చేరి జట్టు మూడో స్థానంలో, ఆంధ్రప్రదేశ్ జట్టు నాలుగో స్థానంలో నిలిచాయి. విజేతలకు ఎంఎల్ఎ ఆనందరావుతో, ప్రభుత్వ విప్ ముమ్మిడివరం ఎంఎల్ఎ దాట్ల బుచ్చిరాజు, పి.గన్నవరం ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ బహుమతులు అందజేశారు. టోర్నీ అధ్యక్షులు పలచోళ్ల పద్మనాభం, ఉపాధ్యక్షుడు లంకే భీమరాజు, సంయుక్త కార్యదర్శి అయితాబత్తుల అజయ్ సింగ్, కోశాధికారి గుబ్బల శ్రీనివాసరావు, దేశంశెట్టి లక్ష్మీనారాయణ, పలచోళ్ల నాగేశ్వరరావు, దంతులూరి శ్రీనివాసరాజు, మన్నే వెంకటేశ్వరరావు, అయితాబత్తుల నరేష్ పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్‌తో ఉత్తమ ఫలితాల సాధన

ప్రజాశక్తి-రావులపాలెం

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు బోధనతో పాటు స్టడీ సర్కిల్ ఎంతగానో దోహదపడుతుందని బాలుర ఉన్నత పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ నందం వీర వెంకట సత్యనారాయణ అన్నారు. సోమవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం కె.వీరభద్రరావు ఆధ్వర్యంలో చైర్మన్ సత్యనారాయణ ఆర్థిక సాయంతో ఎస్‌టియు రూపొందించిన పదో తరగతి స్టడీ మెటీరియల్‌ను కోట సోమేశ్, విద్యాశాఖాధికారి బి.శ్రీనివాసరాజు, సర్వశిక్షాభియాన్ అధికారి రమేష్ బాబు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలు, స్టడీ మెటీరియల్ క్షుణ్ణంగా చదివిఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. జెడ్‌పిటిసి శ్రీనివాసరావు, అడపా శ్రీనివాసరావు, కుసుమే కింగ్, పి.మరియన్ రాజు పాల్గొన్నారు.

ఉత్సాహంగా మండల స్థాయి సైన్స్ ఫెయిర్

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

కపిలేశ్వరపురం జెడ్‌పి ఉన్నత పాఠశాలలో సోమవారం మండల స్థాయి సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ కె.తాతారావు, సైన్స్ ఫెయిర్ నోడల్ ఆఫీసర్‌గా అంగర జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం అంగర రాజు, సైన్స్ ఉపాధ్యాయులు, జె.రమేష్ బాబు పాఠశాల హెచ్ఎం వంగా శ్రీనివాస్, వివిధ పాఠశాలల హెచ్ఎంలు, సైన్స్ ఉపాధ్యాయులు, పాల్గొన్నారు. వ్యక్తిగత విభాగంలో టేకి ఉన్నత పాఠశాల విద్యార్థిని అమృత సుస్మిత సోలార్ పవర్ ఇరిగేషన్‌లో ప్రథమ బహుమతిని సాధించింది. గ్రూప్ ప్రాజెక్ట్ విభాగం నుంచి కాలేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి డి.రోహన్, ఏజ్ కాలిక్యులేషన్‌లో ప్రథమ బహుమతి సాధించారు. వ్యక్తిగత విభాగంలో శ్రీరామకృష్ణ హైస్కూల్ ప్రైవేటు పాఠశాల అంగరకు చెందిన పి.గాయత్రి ప్రథమ బహుమతి సాధించింది.

నిబంధనల మేరకు ఇసుక ర్యాంపు నిర్వహణ

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

ప్రభుత్వ నిబంధనల మేరకు అనుసరించి ఇసుక ర్యాంపు నిర్వహించాలని రామచంద్రపురం ఆర్‌డిఒ అఖిల అన్నారు. సోమవారం కపిలేశ్వరపురం ఇసుక ర్యాంపును ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జియో కో ఆర్డినేట్ పరిధిలో యంత్రాలను వినియోగించకుండా మాన్యువల్‌గా ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ మాత్రమే తవ్వకాలు జరపాలన్నారు. ఇచ్చిన టార్గెట్ మేరకు ప్రతి రోజూ ఇసుక తవ్వకాలు చేస్తున్నారా, లేదా శాండ్ రీచ్ ప్రాపర్‌గా జరుగుతుందా, ఏ విధంగా డిస్పాచ్ చేస్తున్నారు తదితర అంశాలపై రెవెన్యూ, పంచాయతీ, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా ర్యాంపు నిర్వహించాలని ఆమె నిర్వాహలను ఆదేశించారు. సిబ్బందికి రాంప్ నిర్వహణపై పలు సూచనలు చేశారు. ఆర్‌డిఒ వెంట తహశీల్దార్ పి.చిన్నారావు, ఆర్ఐ అజ్జమ్మ, శ్రీనివాస్, కార్యదర్శి శివ చక్రవర్తి పాల్గొన్నారు.